క్లుప్తంగా

రాహుల్ ఆస్పత్రి రిజిస్ట్రేషన్ రద్దు



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని రాహుల్ ప్రైవేటు ఆస్పత్రి రిజిస్ట్రేషన్ రద్దు చేసినట్లు డీఎంహెచ్‌వో జారీ చేసిన ఆర్డర్ కాపీని ప్రైవేటు వైద్యుడు రాజుకు సోమవారం సీహెచ్‌వో రమేశ్ అందజేశారు. ఆస్పత్రిలో ఇక నుంచి ఎలాంటి వైద్యం అందించవద్దన్నారు. నిబంధనల ప్రకారం క్వాలిఫైడ్ వైద్యులు లేకుండా ఆస్పత్రి నడుపుతున్నందున రిజిస్ట్రేషన్ రద్దు చేసినట్లు ఆర్డర్‌లో పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఫరీదా పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేయాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఉండి పార్టీని బలోపేతం చేయడానికి కృషిచేయాలని పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని కన్‌కల్ గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాలలో సమస్యలను వివరిస్తే ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు దృష్టికి తీసుకెళ్తామన్నారు. నాయకులు షౌకత్ అలీ, నరేందర్ రెడ్డి, నర్సారెడ్డి, సంజీవులు, మేకల రాజు అఖిల్‌రావు తదితరులున్నారు.

జీపీకి విద్యుత్ బల్బుల అందజేత



భిక్కనూరు : వీధి దీపాలు లేక లక్ష్మీదేవునిపల్లి గ్రామంలో ప్రజలు అవస్థలు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నర్సింలు రూ. 36 వేలతో విద్యుత్ బల్బులను వాటిని అమర్చేందుకు అవసరమైన సామగ్రిని గ్రామపంచాయతీకి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నేతలు ఏనుగు శ్రీనివాస్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులున్నారు.

అక్రమంగా విద్యుత్ వినియోగం



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ ఇస్తున్నప్పటికి, కొన్ని తండాల్లో ఇప్పటికీ కొండీలు వేసుకుని విద్యుత్‌ను వినియోగించుకుంటున్నారు. మండలంలోని పెద్దదేవిసింగ్ తండాలో కొందరు వ్యక్తులు ఇలా విద్యుత్ తీగలకు కొండీలు వేసి కరెంట్ వాడుకుంటున్నారు.

పారిశుధ్యం పనుల పరిశీలన



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని కొర్పోల్, లింగంపేటతో పాటు పలు గ్రామాల్లోని వీధుల్లో సోమవారం పారిశుధ్య పనులను ఎంపీడీవో నరేష్ పరిశీలించారు. రోడ్లపై నిలిచిన మురికి నీటిని తొలగించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో మలహిరి, కార్యదర్శి శ్రవణ్‌కుమార్, వైద్య సిబ్బంది, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

కబ్జా నుంచి తప్పకోవాలి



భిక్కనూరు : మండల కేంద్రంలో గ్రామాభివృద్ధి కమిటీకి సంబంధించిన 10 గంటల స్థలంను కబ్జా చేసిన వారు వెంటనే తప్పుకోవాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. సోమవారం మాజీ సర్పంచ్ తున్కి వేణు, సిద్దరామేశ్వరాలయ పునర్నిర్మాణ క మిటీ చైర్మన్ అందే మహేందర్‌రెడ్డి, విండో వైస్‌చైర్మ న్ ముచ్చర్ల రాజిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అంబల్ల మల్లేశం,నేతలు పాల రాంచంద్రం, ము దాం సత్తయ్య, సరస్వతి ప్రభాకర్, డప్పు రవి, ఉప్పరి సాయిలు, వెంకటిగౌడ్ కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలించారు. అక్రమార్కులు చదును చేసి కడీలు పాతారని వెంటనే వారు కబ్జా చేయడాన్ని ఆపకుంటే తీవ్ర చర్యలుంటాయన్నారు.

నర్సింగ్ అసిస్టెంట్ కోర్సులో ఉచిత శిక్షణ

కామారెడ్డి టౌన్: హైదరాబాద్‌లోని ప్రథమ్ హెల్త్ కేర్ శిక్షణ కేంద్రంలో నర్సింగ్ అసిస్టెంట్ కోర్సులో రెణ్నెళ్ల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. ఈ విషయాన్ని ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ సరిత సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. యువత ఈనెల 13వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, 90002 03952లో సంప్రదించాలన్నారు.



తాడ్వాయిలోని దేమికలాన్ పాఠశాలలో కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీచర్లు, విద్యార్థులు



నస్రుల్లాబాద్‌లోని సమీకృత భవనంలో..



మద్నూర్ తహసీల్దార్ కార్యాలయంలో..

ఘనంగా కాళోజీ జయంతి



ఎల్లారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో..

ప్రజాకవి, తెలంగాణ సాంస్కృతిక సారథి కాళోజీ నారాయణరావు జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధులుగా తెలంగాణ ప్రజాకవిగా పేరొందిన కాళోజీని ప్రతిఒక్కరూ స్మరించుకోవాలని వక్తలన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



రాజంపేటలోని కేజీబీవీలో ఉపాధ్యాయురాలు లక్ష్మీనర్సవ్వకు సన్మానం



భిక్కనూరు సౌత్‌క్యాంపస్‌లో కాళోజీ చిత్రపటానికి అధ్యాపకుల నివాళి



పట్టణంలో విద్యార్థులకు తెలుగుభాష పుస్తకాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు



జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయంలో..



జిల్లా కేంద్రంలో సాంస్కృతిక సేన ఆధ్వర్యంలో..



బాన్సువాడలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



ఎల్లారెడ్డి మోడల్ స్కూల్‌లో..



దోమకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో..

ఘనంగా రైతు దినోత్సవం

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలో సోమవారం భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో బలరామ జయంతిని పురస్కరించుకొని రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ అధ్యక్షుడు కొప్పుల నర్సారెడ్డి మాట్లాడుతూ రైతులంతా ఐక్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఏనుగు లక్ష్మారెడ్డి, రైతు ప్రతినిధులు విఠల్ రెడ్డి, భూంరెడ్డి, బిట్ల శంకర్, రాజిరెడ్డి, దుర్గయ్య, రాజయ్య, చౌకి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని ఎర్రాపహాడ్ గ్రామంలో సోమవారం బలరామ జయంతి సందర్భంగా ఉత్తమ రైతులను సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, యువకులు పాల్గొన్నారు.

కామారెడ్డి రూరల్ : భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని సరంపల్లి గ్రామంలో బలరాముని జయంతిని నిర్వహించారు. భారతీయ కిసాన్‌సంఘ్ 6వ వార్డు అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్, గ్రామ రైతులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముల్క శ్రీనివాస్, నిట్టు గంగాధర్‌రావు, ఆకుల రూప రవి కుమార్, మామిండ్ల మారుతి, నవీన్, ఆంజనేయులు, వీడీసీ అధ్యక్షుడు మామిండ్ల సిద్దిరాములు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



సదాశివనగర్‌లో రైతును సన్మానిస్తున్న దృశ్యం

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని మోతె గ్రామంలో సోమవారం బలరామునికి జయంతిని ఘనంగా నిర్వహించారు. భారతీయ కిసాన్ సంఘ్ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని మోతె గ్రామానికి చెందిన భారతీయ కిసాన్ సంఘ్ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా దాసరి గంగారెడ్డి, ఉపాధ్యక్షుడు బానోత్ సురెందర్, ప్రధాన కార్యదర్శి వజీర్ రాజేశ్వర్‌రావు, సభ్యులను ఎన్నుకున్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



భిక్కనూరు : రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న తెలంగాణ యునివర్సిటీ సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌గౌడ్‌ను డాక్టరేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. తెలంగాణ యునివర్సిటీ చరిత్రలో తొలిసారిగా సుధాకర్‌గౌడ్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికవ్వడం అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టరేట్ అసోసియేషన్ ప్రతినిదులు డాక్టర్ రాహుల్ నేత, సంతోష్‌గౌడ్, సత్యం, అధ్యాపకులు ప్రతిజ్ఞ, నారాయణ, యాలాద్రి, సరిత తదితరులున్నారు.

రాజంపేటలో..



రాజంపేట : రాజంపేట మండల విద్యావనరులు ఆధ్వర్యంలో ఎంఈవో రామస్వామి ఆధ్వర్యంలో సోమవారం రైతు వేదిక భవనంలో ఉత్తమ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని నిర్వహించారు. 12 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. ముఖ్య అతిథులుగా తహసీల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో రాజేశం, నోడల్ ఆఫీసర్ పూర్ణ చందర్, కాంప్లెక్స్‌ట ఉపాధ్యాయులు తదితరులున్నారు.

ప్రమాణాలకు అనుగుణంగా బోధన



నిజాంసాగర్(జుక్కల్) : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నైపుణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా విద్యబోధన చేపట్టాలని కాంప్లెక్స్ హెచ్ఎం రాంచందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటోతరగతి, రెండో తరగతి విద్యార్థులకు సరళ పదాలు, గుణింతాలు, స్పష్టంగా వచ్చేలా బోధన చేయాలన్నారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి తిరుపతిరెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురుకుల, కస్తూర్బా పాఠశాలల పరిశీలన



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : ప్రభుత్వ విద్య, వైద్యసంస్థల పరిశీలన యాత్రలో భాగంగా ధర్మసమాజ్ పార్టీ నాయకులు సోమవారం తాడ్వాయి మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాల, కస్తూర్బా పాఠశాలలను సందర్శించారు. వంటశాల గది, మరుగుదొడ్లు, ల్యాబ్స్ గదులు, క్రీడా మైదానాన్ని పరిశీలించారు. పాఠశాలలో ఎదుర్కొంటున్న నీటిసమస్యను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కస్తూర్బా పాఠశాలకు వెళ్లేదారి, ఆటస్థలం బురదమయంగా ఉందని, విద్యార్థులకు సరిపడా అదనపుగదులు లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లాకన్వీనర్ బోలేశ్వర్, కోకన్వీనర్ లక్ష్మణ్, మండల అధ్యక్షుడు రాజశేఖర్, ఉపాధ్యక్షుడు మోహన్ తదితరులున్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి



కామారెడ్డి టౌన్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 34 నుండి 22 శాతానికి తగ్గించి బీసీలకు తీరని అన్యాయం చేసిందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ దయాకర్, నాయకులు సుమేర్, రాహుల్, రవి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పది



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే పోచారం, ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్

బాన్సువాడ : సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాల గొప్పదని ఎమ్మెల్యే, వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం బాన్సువాడ రెడ్డి సంఘంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో బాన్సువాడ, బీర్కూర్, నస్రూల్లాబాద్ మండలాల ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్‌తో కలిసి సన్మాన కార్యక్రమానికి హాజరైన పోచారం మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ.50 కోట్లతో 350 అదనపు తరగతి గదులను నిర్మించామన్నారు. దేశంలో ఫుడ్ అండ్ సైన్స్ టెక్నాలజీ కళాశాలలు 13 మంజూరైతే అందులో ఒకటి బాన్సువాడ నియోజకవర్గంలో ఏర్పాటు చేశామన్నారు. బాన్సువాడలో రూ.20 లక్షలతో నిర్మించిన పీఆర్‌టీయూ భవనం పనులు అసంపూర్తిగా ఉన్నందున మరో రూ.10 లక్షలు మంజురు చేస్తున్నట్లు, అట్టి నిధులతో పనులు పూర్తి చేసుకోవాలని అన్నారు. ఎమ్మార్సీ భవనం నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేస్తానన్నారు.

రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతు లు కల్పిస్తు, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న బది లీల ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ అన్నారు. బాన్సువాడ నియోజకవర్గంను మరింత అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే పోచారం, తాను ఒక్కటయ్యామన్నారు. బైరాపూర్ ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కారిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎంఈవో నాగేశ్వర్‌రావు, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుషాల్, పీఆర్‌టీయూ నాయకులు నరహరి, విఠల్, శ్రీనివాస్ తదితరులున్నారు.

ఫిర్యాదులొస్తే సెంటర్లను సీజ్ చేస్తాం

రామారెడ్డి : నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న డయాగ్నోస్టిక్ సెంటర్లపై ఫిర్యాదులు వస్తే తక్షణమే వాటిని సీజ్ చేయడంతో పాటు రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తామని రామారెడ్డి మెడికల్ ఆఫీసర్ సురేశ్ హెచ్చరించారు. సోమవారం రామారెడ్డిలోని డయాగ్నోస్టిక్ సెంటర్లను తనిఖీ చేశారు. వైద్యాధికారి సురేష్ మాట్లాడుతూ ల్యాబ్‌లలో ఎటువంటి ఫేక్ రిపోర్ట్స్ చేయకుండా ఉండాలని, ల్యాబ్ రిజిస్ట్రేషన్ అనేది రిజిస్టర్డ్ హాస్పటల్‌కి అనుబంధంగా ఉండాలన్నారు. అయితే గతంలో రామారెడ్డిలో ఓ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో ఒకరి రిపోర్ట్ మరొకరికి తారుమారు కావడంతో బాధితులు ల్యాబ్ ఎదుట ఆందోళనకు దిగారు.



రామారెడ్డిలో మాట్లాడుతున్న వైద్యాధికారి సురేశ్

వినాయకుడికి కలెక్టర్ ప్రత్యేక పూజలు



కామారెడ్డి క్రైం : కలెక్టరేట్‌లోని జనహిత గణేశ్ మండపం వద్ద సోమవారం కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా, ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఉద్యోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జనహిత గణేశ్ మండలి ప్రతినిధులు వెంకట్ రెడ్డి, సాయి రెడ్డి, సంతోష్ కుమార్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపన్యాస పోటీలు



ఘన్‌పూర్ హైస్కూల్‌లో ఉపన్యసిస్తున్న విద్యార్థిని

మాచారెడ్డి : తెలుగు భాషాదినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని ఘన్‌పూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తెలుగు భాషపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు త్వరలో బహుమతులు ప్రదానం చేయనున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

గణనాథుడికి భక్తితో పూజలు



దోమకొండలోని వినాయక మండపం వద్ద భక్తులకు అన్నదానం

జిల్లావ్యాప్తంగా వినాయక మండపాల వద్ద గణనాథులకు భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. మండపాలను వివిధ రకాల డిజైన్లతో అందంగా అలంకరించారు. మండపాల వద్ద చిన్నారులు కోలాటాలు ఆడారు.

– సాక్షి నెట్‌వర్క్



సదాశివనగర్‌లో గణేశ్ మండపం వద్ద..



దోమకొండలోని పోలీస్‌స్టేషన్‌లో..



జంగంపల్లిలో ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో..



తాడ్వాయిలో రామ్‌దళ్ యూత్ ఆధ్వర్యంలో..





మద్నూర్‌లో కొలువైన గణనాథులు



దేవునిపల్లి గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో..

సంక్షిప్తం

గుంతను పూడ్చిన ఆటో డ్రైవర్‌కు అభినందన



కామారెడ్డి టౌన్ : జిల్లా కేంద్రంలో అశోక్‌నగర్ కాలనీ రైల్వే గేటు వద్ద రోడ్డుపై గుంతను పూడ్చిన ఆటో డ్రైవర్ హజరత్ అలీని మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ అభినందించారు. సోమవారం గుంతను పరిశీలించారు. పట్టణంలో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లపై గుంతలు ఎక్కువయ్యాయని, వాహనదారుల, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా తగిన మరమ్మతులు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సుజాత తదితరులున్నారు.

నేడు సిద్దరామేశ్వరాలయం హుండీ లెక్కింపు

భిక్కనూరు : దక్షిణ కాశీగా పేరొందిన భిక్కనూరు సిద్దరామేశ్వారలయం హుండీ లెక్కింపును ఈనెల 10వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో శ్రీధర్ సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని హుండీని లెక్కించాలని ఆయన కోరారు.

విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందజేత

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని బాయంపల్లి గ్రామానికి చెందిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం బాయంపల్లి యువజన సంఘం ఆధ్వర్యంలో 30 మంది విద్యార్థులకు రూ. 7వేల విలువైన వాటర్ బాటిల్స్, ప్లేట్స్ వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి డీఎల్‌పీవో, మాజీ సర్పంచ్ బాలయ్య, టీచర్లు శైలజ, గ్రామ పెద్దలు సాయిరాం సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



ఎల్లారెడ్డి రూరల్(ఎల్లారెడ్డి) : పట్టణంలోని బీసీ కళాశాల వసతి గృహంలో పోలీసు కళాజాత బృందం వారు సైబర్ నే రాలపై విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు జరిగితే వెంటనే 1930కు సమాచారం ఇవ్వాలన్నారు. రోడ్ సేఫ్టీ, షీటీం గురించి వివరించారు. కళాజాత బృందం సభ్యులు తదితరులున్నారు.

నూతన కార్యవర్గం



కామారెడ్డి అర్బన్/టౌన్ : ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బంగారు మైసయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బి రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా జి ప్రభాకర్ ఎన్నికయ్యారు. జిల్లా గౌరవ అధ్యక్షుడుగా బి బాల్‌రాజు, వర్కింగ్ అధ్యక్షుడిగా గంగాధర్, జిల్లా కార్యదర్శిగా శ్రావణ్‌కుమార్, కోశాధికారిగా హరిలాల్, ఉపాధ్యక్షులుగా నర్సింలు, శ్రీనివాస్, పరుశురాం తదితరులు ఎన్నికయ్యారు.